# ఒక వ్యక్తిపై వాస్తు ప్రభావం - యదార్థ సంఘటన

వ్యక్తి. ఆ వ్యక్తి యొక్క మానసిక స్థితి, జ్ఞానం, అజ్ఞానం, దుర్మార్గపు ఆలోచన, ఆధ్యాత్మిక ఆలోచన యిత్యాది విషయాలన్నీ ఆ వ్యక్తి నివశించే గృహవాస్తుపై ఆధారపడియుంటుంది.

అతడొక చిన్నపాటి వైద్యుడు. ఇతడు వాస్తుసిద్ధాంతి సలహామేరకు గృహం నిర్మించుకున్నాడు. పూర్తి వాస్తు సిద్ధాంతాల ఆధారంగా నిర్మించుకొనడంవలన జ్ఞానవంతుడుగా, న్యాయంగా వృత్తి కొనసాగించాడు. తర్వాత ఆ గృహంపై ఉపగృహం అవాస్తుగా నిర్మించుకున్నాడు. ఆ తదుపరి ఆతనిలో ధనాశ పెరిగిపోయింది. తనవద్దకు వచ్చే రోగులను విపరీతంగా భయపెట్టి అవసరము లేకున్నా శస్త్రచికిత్సలు ఏర్పాటుచేయడం, అందులో తన కమీషనులు తీసుకోవడం ప్రారంభించాడు. గతంలో ఆతనికి గృహాన్ని నిర్మించిన వాస్తుసిద్ధాంతి అతనివద్దకు రాగా అతనికి బాధకల్గించాడు. దానితో ఆ వాస్తు సిద్ధాంతి తన ఉసురు ఆతగాడికి తగులుతుందని అనుకుని వెళ్లిపోయాడు.

ఇతగాడి తండ్రికి అనారోగ్యంచేయగా, ఈ వాస్తు సిద్ధాంతి సలహామేరకు తగుమార్పులు (పడుకొనే మంచంతో సహా) చేయించుకొనిన పిదప, వాస్తువైద్యంతో ఆరోగ్యం పొందడం జరిగింది. ఇతగాడికి ఆస్తి పంపకాలలో ఏభాగం తనవాటాగా తీసుకోవాలో ఈ వాస్తు సిద్ధాంతి సలహాతో తీసుకొని, ఇతని సలహామేరకు బిల్డింగు కట్టించుకొని, ఎలాంటి ఫీజు యివ్వకుండా లాభంపొంది, అలాంటి వాస్తు సిద్ధాంతి విషయంలో నిర్లక్ష్యంచేయగా, తన ఉసురు తగులుతుందని ఆ వాస్తు సిద్ధాంతి అనుకోవడం జరిగింది. కాలవ పండేక ఉసుర్లు తగులుతాయి. ఆ ఉసురు తగిలినపుడు యితగాడు తన తలను బాదుకోక తప్పదు. వాస్తు సిద్ధాంతి అంటే నవగ్రహాల శిష్యుడు. గ్రహగతులను మార్చే శక్తి వాస్తుసిద్ధాంతికి ఉంటుంది. తమశిష్యుడిని బాధపెట్టిన వ్యక్తిని నవగ్రహాలు శపిస్తాయి.

ఇతగాడి దగ్గరకు మెడికల్ కాలేజీలో ఉన్నత విద్యార్హతలుగల ప్రొఫెసర్లు రారు. రాజకీయ ప్రముఖులు, సినిమా ప్రముఖులు యిత్యాది ఎవ్వరు రారు. కాని ఆ వాస్తు సిద్ధాంతివద్దకు పైనపేర్కొన్న ఉన్నతులు వస్తూంటారు.

ఇతను ఉంటున్న చిన్నపట్నంలో యితనికి ఎలాంటి ప్రాముఖ్యత, స్థాయి గౌరవంలేవు. అయినా తనొక అత్యంత ఉన్నతుడనని భావించి, అహంతో నేత్రాలు మూసుకుపోయిన కుహనా వైద్యుడు యితడు. ఇతని పేరు ప్రపంచవ్యాప్తంగాగాని,దేశవ్యాప్తంగాగాని, రాష్ట్రవ్యాప్తంగాగాని కనీసం అతని జిల్లా వ్యాప్తంగాగాని, ఆఖరుకి ఆతని ఊళ్లోనే లేదు. అదీ అతని స్థాయి.

కృతజ్ఞత లేని వ్యక్తికి తన ఉసురు తప్పక తగులుతుందని ఆ వాస్తు సిద్ధాంతి నవగ్రహాలను ప్రార్థించడం జరిగింది. ఆ వాస్తు సిద్ధాంతియొక్క విద్యార్హతలలో, ఆర్థికసామాజిక భౌగోళిక స్థాయిలలో ఏవొక్కదానికి ఆ వైద్యుడు సరితూగడు. ఖాళీ విస్తరాకు ఎగిరెగిరి పడటం సహజం.

అయ్యా గురువుగారూ, మీకు వైద్యంచేస్తానని చెప్పి ఎయిడ్స్ రోగులకువాడిన సూదులను మీకువాడే అవకాశం ఆతనికి రాలేదు. అందుచేత మీరు చాలా అదృష్టవంతులు అని ఆ వాస్తు సిద్ధాంతి శిష్యులు అనడం జరిగింది. హతోస్మి. నిజమే. భగవంతుడు తనని కాపాడినాడు అని ఆ వాస్తు సిద్ధాంతి ఆనందపడినాడు.

గతంలో అరవై సంవత్సరాలకు పూర్వం అదేగ్రామంలో ఓ వైద్యుడు అతి చిన్న వైద్యవృత్తి క్వాలిఫికేషన్‌తో రోగులను బెదరించి విదేశీ ఇంజక్షనుల పేరుతో అత్యంత అధికమైన ధనాన్ని ఫీజులుగా వసూలుచేసి వందలకొలది ఎకరాల భూములను, బంగళాలను, ఇళ్లను సంపాదించడం జరిగింది. కాని ఆ కొండంత ఆస్తులు రెండవ తరంనుండి క్షీణించి, అతగాడి వారసులు సర్వం కోల్పోవడం, అందులో ఒకరు పిచ్చివారై రోడ్లపై తిరగడం, మరికొంతమంది అనాథలు అవ్వడం, ముత్తాతగారి కొండంత ఆస్తులు నామరూపాలు లేకుండా పోయాయి.

ఇతగాడి తండ్రి పెద్దవయసులోవుండి అవివాహితయైన చిన్నవయసు యువతితో సంబంధం పెట్టుకొని సంఘంలోపరువు పోగొట్టుకున్నాడు. ఈరోజున యితని దురాశ యితనిని సంఘంలో గౌరవహీనుడను చేసింది. ఈ బాపతు వ్యక్తులు నిత్యం పుణ్యక్షేత్రాలకు పోయి అక్కడి హుండీలలో నాణేలు వేసేస్తు పాపప్రక్షాళన అయ్యిందని భ్రమసిపోతూంటారు. కాని యితగాడి పాపిష్ఠి సంపాదన యితని సంతానానికి ఏ విధంగాను ఉపయోగపడదు. ఇంతాచేస్తే వైద్యవృత్తిలో యితగాడి క్వాలిఫికేషను బహుతక్కువ. వైద్యకళాశాలలో ప్రొఫెసర్లుగా పనిచేసే ఉన్నత విద్యావంతులు సహితం పండితులను గౌరవిస్తూ ధర్మమార్గంలో వైద్యం చేస్తూంటారు. దురదృష్టం ఏమిటంటే తనొక అత్యంత ఉన్నతమైన వైద్యుడనని అతగాడు భ్రమిస్తూ వుంటాడు.

వాస్తు దోషాలే యితగాడి మానసిక వైపరీత్యానికి కారణం. వ్యభిచారం, హత్యలు, దుర్మార్గపు కార్యకలాపాలు యిత్యాదులన్నీ వాస్తుదోషాలే. మహాత్మా గాంధీజీ హత్య బిర్లామందిరం నైరుతి గేటు సమీపంలో జరిగింది. దానికి కారణం అక్కడి నైరుతి దోషాలేఈ గ్రామీణ వైద్యుడిలాంటివారిని చూచి జాలిపడక తప్పదు. జ్ఞానం, అజ్ఞానం అనేవి రెండు భిన్నధృవాలు. వీటికి కారణం వాస్తుశక్తి.

ఒక గృహాన్ని చూచి ఆ గృహంలోని వ్యక్తుల జీవితాలను తేలికగా విశ్లేషించి చెప్పవచ్చును. అధర్మ మార్గంలో, మోసపద్ధతులలో ధనాన్ని సంపాదించి తద్వారా స్థిరాస్తుల రూపంలోనో, బ్యాంకు బ్యాలన్సుల రూపంలోను ఏర్పరచి తమ తమ సంతానానికి భవిష్యత్ అవసరాలు తీర్చునని భావించే ఆలోచన ఒట్టి భ్రమ. ఆ రకమైన సొమ్ము చివరకు నిరుపయోగం అవ్వడమేకాకుండా, అట్టివారి వారసులు భయానక కర్మ జీవితాలను పొందుతారు. ఆ బాపతు వ్యక్తులే రోడ్లపై మనకు తరచు కనిపించే పిచ్చివాళ్లు, అనాథలు. భయంకర రోగపీడితులు.

వైద్యవృత్తిని అడ్డుపెట్టుకొని రోగులను భయపెట్టి ధనాన్ని సంపాదిస్తే చివరకు ఆ వారసులు రోగపీడితులుగా, పిచ్చివాళ్లుగా దైవం శపిస్తుంది. ఏ కారణాన్ని చూపించి ధనాన్ని సంపాదించాడో అదే కారణం ఆ గృహంలోకి ప్రవేశిస్తుంది.

Click here to get your free novaPDF Lite registration key